

ప్రజాశక్తి
బుధవారం 25 సెప్టెంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వరద బాధితులకు ఆర్థిక సాయం

నెల్లూరు : విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం నగరంలోని పలు వాకర్స్ అసోసి యేషన్ సభ్యులు తమ దాతృత్వం చాటుకున్నారు. సిఎం సహాయనిధికి రూ.2,42,200 చెక్కులను జాయింట్ కలెక్టర్ కె కార్తీక్‌కు అందించారు. మంగళవారం ఉదయం జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో విఆర్‌సి వాకర్స్ అసోసి యేషన్ వారు రూ.లక్ష, ఆర్‌ఎస్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ రూ.75వేలు, ఎస్‌పిఎస్‌ఆర్ జడ్పీ వాకర్స్ అసోసియేషన్ రూ.50వేలు, పుత్తా ఎస్టేట్ వాకర్స్ అసోసియేషన్ రూ.5వేలు, మై వాకర్స్ అసోసియేషన్ రూ.12200ల చెక్కులను విడివిడిగా జేసీకి అందజేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నళినీమోహన్, సుధాకర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, బల రామయ్యానాయుడు, సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రాఘవరెడ్డి, మెట్టు సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

కూటమిలో పదవుల కుంపటి..!

ఇద్దరికి ఛైర్మన్లు, ముగ్గురికి డైరెక్టర్లు - సీనియర్లు ఎదురుచూపు..

రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వం వంద రోజుల తరువాత నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది. రాష్ట్ర వ్యాపితంగా 20 ఛైర్మన్ల పోస్టులు భర్తీ చేయగా, జిల్లాకు రెండు దక్కాయి. టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌కు రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్, జనసేన నాయకులు వేములపాటి అజయ్‌కుమార్‌కు టిడ్కో కార్పొరేషన్ ఛైర్మన్‌గా అవకాశం దక్కింది. కోవూరు, కావలి, నెల్లూరు నియోజకవర్గాల నుంచి ముగ్గురికి డైరెక్టర్లుగా అవకాశం కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారిక ప్రకటన చేశారు. టిడిపిలో సీనియర్ నాయకులకు తొలి జాబితాలో చోటు దక్కలేదు. ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి, ఇతర పార్టీల వారికి పదవులు ఇచ్చి పార్టీకి న్యాయం జరగలేదని టిడిపి నేతలు కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూటమిలో పదవుల కుంపటి పెట్టారనే విమర్శలున్నాయి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నూతన ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది. పార్టీకి పనిచేసి, గత ఎన్నికల్లో ఎంఎల్‌ఎ టికెట్ ఆశించి భంగపడ్డ నేతలకు న్యాయం చేస్తామని గతంలో చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అందులో భాగంగా తొలి విడత జాబితా వచ్చింది. గత ఎన్నికల్లో టిడిపి టికెట్ ఆశించి చివరి నిముషంలో కోల్పోయిన పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌కు ఎంఎల్‌సి పదవి వస్తుందని అందరూ భావించారు. తనకు ఎంఎల్‌ఎ ఇవ్వాలని ఆలస్యమైనప్పటికీ ఇవ్వాలంటూ డిమాండ్ చేసినట్లు తెలిసింది. అయినప్పటికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ పదవి ఇచ్చి సర్దుబాటు చేసింది. కమ్యునిస్టు సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది కీర్తిశేషులు వేములపాటి అనంతరామయ్య కుమారుడు, అజయ్‌కుమార్‌కు నెల్లూరు సిటి నుంచి జనసేన పార్టీ తరపున ఎపి టిడ్కో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఆయన తొలి నుంచి చిరంజీవి కుటుంబంతో ఉన్నారు. ప్రజా రాజ్యం సమయంలోనూ, జనసేనలోనూ కీలకంగా ఉన్నారు. ఆ కుటుంబ సభ్యుల్లో ఒకరుగా ఉండడంతో నెల్లూరు నగరం నుంచి ఆయనకు అవకాశం కల్పించారు. నెల్లూరు నగరం నుంచి అనేక మంది సీనియర్లు ఉన్నప్పటికీ మంత్రి పి.నారాయణ తన అనుచరుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డికి సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇప్పించుకున్నారు. ఆయన డిసిఎంహెచ్ ఛైర్మన్ అవకాశం కావాలంటూ రాజధాని చుట్టూ తిరిగినా చివరికి డైరెక్టర్‌తో సరిపెట్టారు. కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డి పాళెంకు చెందిన సీనియర్ నాయకులు టి. నరసింహస్వామికి పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం ఇచ్చారు. కావలి నియోజకవర్గం అల్లూరు మాజీ సర్పంచ్ తిరివీధి అనురాధకు ఎపి ఎస్‌టి కో-ఆపరేటివ్ ఫైనాన్స్ సొసైటీ డైరెక్టర్‌గా అవకాశం ఇచ్చారు. జిల్లాలో ఐదుమందికి అవకాశం దక్కగా అందులో ఒకరు జనసేన నేతకు అవకాశం వచ్చింది. నెల్లూరు నుంచి సీనియర్ పార్టీ నేత జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు ఎంఎల్‌సి దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. కొంత ఆలస్యమైనప్పటికీ ఆయనకు పదవి రానున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చసాగుతోంది..

పార్టీ సీనియర్లు ఎదురుచూపు..!

టిడిపి సీనియర్లు తమకు నామినేటెడ్ వస్తుందని ఆశగా ఎదరుచూస్తున్నారు. తొలి జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశ చెందారు. ఎంఎల్‌ఎ టికెట్ ఆశించి భంగపడ్డ నేతలకు అవకాశం దక్కలేదు.



అబ్దుల్ అజీజ్ (టిడిపి)



అజయ్‌కుమార్(జనసేన)

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లరెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకోసం పనిచేస్తున్నారు. కోవూరు టికెట్ చివరి వరకు వచ్చి దూరమవుతోన్న పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి మౌనంగా ఉన్నారు. కావలి నియోజకవర్గం నుంచి మాలేపాటి సుబ్బానాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు కంభం విజయరామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, బొల్లినేని రామారావు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.అనురాధ, పెళ్లకూరు దినేష్‌రెడ్డి, డాక్టర్ జెడ్.శివప్రసాద్, ఆనం వెంకటరమణారెడ్డి, గూటూరు కన్నబాబు, మాజీ జెడ్‌పి ఛైర్మన్ చెంచలబాబుయాదవ్, వంటి నేతలు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూశారు. అవకాశం కనిపించలేదు. తరువాత వచ్చే జాబితాలోనైనా తమకు అవకాశం ఇస్తారా లేదా అనే అనుమానాలు వెంటాడుతున్నాయి. పార్టీకి సేవలందించిన వారిని గుర్తించాలని, ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి కాకుండా తమవైపు చూడాలంటున్నారు. మరో జాబితా సిద్ధమవుతోంది. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు...



సబ్ కలెక్టర్ శ్రీపూజకి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచులు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి -కందుకూరు

చేసిన పనులకు బిల్లులను చెల్లించాలని కోరుతూ కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వలేటివారిపాలెం మండల సర్పంచ్‌లు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ సర్పంచ్ లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఎంపీడీవో పెండింగ్‌లో ఉంచారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి దాదాపుగా రూ 35 లక్షల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఫోన్ ద్వారా ఎంపిడిఒను వివరణ అడిగి తెలుసుకున్నారు. నిబంధన మేరకు పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. నిబంధనలను అనుసరించి పెండింగ్ లో ఉన్న బిల్లులను క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వలేటివారిపాలెం జడ్పిటిసి ప్రతినిధి ఇంటూరి హరిబాబు, ఎంపీపీ, సర్పంచ్ లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కందుకూరు : ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను విధిగా పాటించాలని, వాహనాలు మీద పరిమితికి మించి ప్రయాణం చేయడం నేరమని, అది ప్రమాదాలకు దారితీస్తుందని కందుకూరు పట్టణ ఎస్సై సాంబయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం కందుకూరు పోస్ట్ ఆఫీస్ కూడలి లో పలు ద్విచక్ర వాహనాలను ఆయన తనిఖీ చేశారు. త్రిబుల్ రైడింగ్ చేసేవారికి ఫైన్లు విధించడం జరుగుతుందని చెప్పారు. ఎస్సై ఎడ్వర్డ్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో గృహ సముదాయంలో సమస్యలు తిష్ట : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర నియోజకవర్గ పరిధిలోని 54 వ డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనీలో సమీపంలో ఉన్న టిడ్కో గృహాల సముదాయంలో సమస్యలు తిష్ట వేశాయి. ఆ గృహాల్లో నివాసముండే సుమారు 2 వేల మంది నిరుపేద కుటుంబాలు దుర్భరమైన జీవనం గడుపుతు న్నారు. మంగళవారం టిడ్కో గృహాలున్న ప్రాంతాన్ని స్థానిక సిపిఎం నాయకులు పరిశీలిం చారు. ఆ గృహాల్లో నివాసం ఉంటున్న ప్రజలు పలు సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసుకొచ్చారు. డ్రెయినేజీ, పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని, దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పట్టించు కోకుండా కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన ప్రజారంజకంగా సాగిందంటూ గొప్పులు చెప్పుకుంటూ స్టిక్కర్లు ఇంటి తలపులకు అంటించి వెళ్తున్నారని విమర్శించారు. సమస్యల పట్ల అధికారుల నిర్లక్ష్యం విడనాడి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఎం గా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమస్యపై కలెక్టర్ స్పందించి టిడ్కో గృహ సముదాయం వద్ద నెలకొన్న సమస్యల పరిష్కారానికి పరిష్కారం చూపాలన్నారు. కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి ఈ ప్రాంతంలో గృహాల మధ్య నిలిచిపోయిన మురుగు నీటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం 54 వ డివిజన్ శాఖ కార్యదర్శి షేక్. జాఫర్, స్థానిక నాయకులు సురేష్ మాట్లాడారు. నాయకులు షేక్ ఖాదర్ బాబు, అల్లా బక్షు, ఆనంద్,ఖాదర్, ఫజులు,గురుస్వామి ఉన్నారు.



టిడ్కో గృహసముదాయంలో నిలిచిన నీటిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

పిఎంపిల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-నెల్లూరు : ఆధునిక వైద్యంలో పిహెచ్‌పిలు పోటీపడి విధులు నిర్వహిస్తున్నారని నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం, టౌన్ హాలులో జరిగిన గుండె, మానసిక, చెవి. ముక్కు. గొంతు సమస్యలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో కూడా పిఎంపి సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ జి. సుజిత మాట్లాడుతూ పేదలకు అందుబాటులో అతి తక్కువ ఫీజులతో ఎల్లవేళలా పిఎంపిలు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రముఖ హార్ట్ స్పెషలిస్ట్ డి.నాగ భూషణ్ ,ఇఎన్టీ వైద్యులు డా.టి.సుమన్ కష్ణా రెడ్డి మాట్లాడారు. పి.ఎం.పి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అతిధులను ఘనంగా సత్కరించారు. పిహెచ్.పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, డిస్టిక్ యూత్ కోఆర్డినేటర్ డాక్టర్ మహేంద్రరెడ్డి, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పీ. హెచ్.పీ నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు ఉన్నారు.



అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రమాదవశాత్తూ సంభవించిన అగ్ని ప్రమాదంలో ఓ పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది .ఈ ఘటనలో సుమారు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని బాధితులు వాపోతున్నారు. తోటపల్లిగూడూరు దళితవాడకు చెందిన ఆమారి మల్లిఖార్జున్, మాధవి దంపతుల పూరిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో దాచి పెట్టిన 50 వేల రూపాయలతో పాటు, లక్షా, 50 వేల రూపాయల విలువైన వస్తు సామగ్రి, ఫర్నిచర్, దుస్తులు మొత్తం దగ్ధం కావడంతో కట్టు బట్టలతో కుటుంబ సభ్యులు వీధిన ప డ్డారు. బాధితులను స్థానిక టిడిపి నాయకులు మన్నెం జితేంద్ర గౌడ్ పరామర్శించారు. తహశీల్దార్ సూచన మేరకు ఆర్ఐ, విఆర్వో పరిశీలించారు. అగ్ని మాపక సిబ్బంది మంట లను అదుపు చేసింది. అగ్ని ప్రమా దంతో సర్వస్వం కోల్పోయామని ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

కార్పొరేషన్ అధికారి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. గా అలహరి శేషగిరిరావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఆయన కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పరిపాలన పరమైన పలు అంశాలను చర్చించారు.

రైతులకు సూచనలు

నెల్లూరు : రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం చేపట్టిన ఈ కార్యక్రమంలో వ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు సర్పంచ్ కందుకూరు రవణమ్మ, ఉపసర్పంచ్ మలినేని వేణు నాయుడు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ అల్లాభక్షు, ఎంపీటీసీ సాదినేని హనుమాయమ్మ ఉన్నారు.

వ్యర్థాలు తొలగింపు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రపంచ నదుల దినోత్సవం సందర్భంగా రంగనాయకుల పేట నెల్లూరు పెన్నా నది పరిసర ప్రాంతాలను, కవిబ్రహ్మ తిక్కన పార్కు పరిసర ప్రాంతాలల్లో ఎన్‌సిసి క్యాడెట్లు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం 10 ఆంధ్ర నావెల్ యూనిటీ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గొదన్గవే గారి ఆదేశాల మేరకు కెఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల, బి. వి. నగర్, సీసీ సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు, మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్, వెంగళరావు నగర్ సెకండ్ ఆఫీసర్ సి.వి నాగరాజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

బ్రిడ్జి నిర్మించాలి : సిపిఐ

ప్రజాశక్తి -కందుకూరు : నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా కందుకూరు నుంచి గుడ్లూరు వెళ్లే రహదారిలో కొండ ముసుసుపాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరు మాలకొండయ్య అన్నారు. మంగళవారం కందుకూరు సిపిఐ సమితి ఆధ్వర్యంలో కొండముడుసుపాలెం నేషనల్ హైవే వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, సిపిఐ నాయకులు రాము ఉన్నారు.

చూడి గేదెకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని తిమ్మారెడ్డి పాలెం గ్రామానికి చెందిన నల్లబోలు రాంబాబుకు చెందిన 9 నెలలు గర్భంతో ఉన్న గేదె ఒకసారిగా మేతమేయకుండా అనారోగ్యానికి గురి కావడంతో రాంబాబు మండల పశు వైద్యాధికారి శ్రీకాంత్ కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి గేదెను పరీక్షించారు. గర్భాశయం మెలికి పడిందని నిర్ధారించారు. వెంటనే పశువైద్యాధికారి 1962 నెంబర్ కి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశారు .దీంతో జిల్లా పశువైద్యశాలకు గేదెను తరలించి అక్కడ మెరుగైన వైద్యం చేసి తిరిగి మొబైల్ వ్యాన్ లో తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి సురక్షితంగా తీసుకొచ్చారు. 1962 మొబైల్ సేవలు ఎంతో ఉపయోగపడ్డాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పశువైద్యాధికారి శ్రీకాంత్ కు రాంబాబు కతజ్ఞతలు తెలిపారు. మొబైల్ వాన్ డాక్టర్ వాసంతి,అభిషేక్,వెటర్నరీ అసిస్టెంట్ వినోద్ తదితరులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

'టిఆర్ఆర్'లో ఎన్ఎస్ఎస్ దినోత్సవం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ ఎస్ 55వ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎం రవి కుమార్ ప్రసంగిస్తూ జాతీయ సేవా పథకంలో చేరి సమాజానికి తమ వంతు సహకారాన్ని అందించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్ బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కోటపాటి నరేష్ రాజా, షేక్ షానాజ్ బేగం మాట్లాడారు.ఆటలు, వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

నేడు 'ప్రజావేదిక'

ప్రజాశక్తి - లింగసముద్రం : రాష్ట్రంలో మహాకూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ ప్రగతిని ప్రజలకు వివరించడంలో భాగంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మండల కేంద్రమైన లింగసముద్రంలో బుధవారం జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు తెలిపారు.

రవాణా రంగాన్ని నిర్వీర్యం చేయొద్దు

ఆర్‌టిఎ కార్యాలయం ఎదుట కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం ఎం.వి.యాక్టు సవరణ బిల్లుకు ఆమోదం తెలిపి వాహనాలకు సెన్సార్ పద్ధతిని అనుసరించి ఫిట్నెస్ సర్టిఫికేట్ మంజూరు, డ్రైవింగ్ లైసెన్స్ కేటాయింపు ప్రయివేట్ ఏజన్సీలకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకొని రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని సిఐటియు నాయకులు విమర్శించారు. మంగళవారం రవాణా రంగంలోని కార్మికులు ఆర్‌టిఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మంగళవారం ఆటో యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ట్రాన్స్‌పోర్టు రంగానికి సంబంధించిన లారీ వర్కర్స్ యూనియన్, లారీ యజమానుల అసోసియేషన్, పలు రవాణా రంగాలకు చెందిన కార్మికులు భక్తవత్సలనగర్ సెంటర్ నుంచి భారీ ప్రదర్శనగా ఆర్‌టిఏ కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్‌టిఏ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమానికి ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి.రాజా అధ్యక్షత వహించారు. ఆర్‌టిఎ అధికారులు చేయాల్సిన పనులను ప్రయివేట్ ఏజెన్సీలకు కట్టబట్టి కార్పొరేట్ శక్తులకు ఆదాయం చేకూరే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. ఆటో కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు తీసుకుంటున్న ఆనాలోచిత నిర్ణయాల వల్ల పెట్రోల్, డీజల్ ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ 2019 మోటారు వాహన చట్ట సవరణ బిల్లు అమలులోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం వివిధ జివోల రూపంలో రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. లారీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరించుకొని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆర్‌టిఎ అధికారులను కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. రూరల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు బత్తల కిష్టయ్య ,సిఐటియు రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్ , కొండ స్వామి, లారీ ఓనర్స్ అసోసి యేషన్ నాయకులు మల్లారెడ్డి ,ఆటో కార్మిక సంఘం సిటీ కార్యదర్శి పి మురళి, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కే సామ్సన్ ,ఎం సుదాకర్ , ఆటో జిల్లా కమిటీ సభ్యులు ఎం సురేష్ లవన్ కుమార్, ఎస్డి హమీద్ ఉన్నారు.



ర్యాలీ చేపట్టిన కార్మికులు

పలుచోట్ల 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి -వలేటివారి పాలెం : కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని కలవళ్ళ గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి వంద రోజుల్లో అమలు చేసిన పథకాలను నాగేశ్వరరావు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గోడలకు స్టిక్కర్లు అతికించారు. సచివాలయం దగ్గర మొక్కలు నాటారు. గ్రామంలోకి వచ్చిన ఎంఎల్ఎకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా పొలం పిలుస్తోంది పోస్టర్‌ను ప్రజావేదికపై ఎంఎల్ఎ ఆవిష్కరించారు. ఎంపిడిఒ శేషుబాబు, తహశీల్దార్ ఎస్.కె అబ్దుల్ హమీద్, వ్యవసాయ శాఖ ఏడిఏ పి.అనసూర్య, ఏవో హేమంత్ భరత్ కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామపార్టీ అధ్యక్షుడు స్వర్ణ చిన నాంచారయ్య, ఉపసర్పంచ్ జడ అనిల్ పాల్గొన్నారు.

నెల్లూరు : ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఒక మంచి విజన్ ఉన్న నాయకుడని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం నగరం 48వ డివిజన్.. ఉయ్యాల కాలువకట్ట తదితర ప్రాంతాల్లో...ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి నారాయణ డివిజన్‌లో పర్యటించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మున్సిపల్ కమిషనర్‌సూర్యతేజ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కందుకూరు : ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైన సందర్భంగా మున్సిపాలిటీ పరిదిలోని ఏడో వార్డులో వాసవి నగర్‌లో ఆర్యవైశ్య టిడిపి నాయకులు నియోజకవర్గ టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, కోశాధికారి కొత్తూరి సుధాకర్ రావు, ఆర్యవైశ్య టిడిపి నాయకులు కోటా కిషోర్ సచివాలయ సిబ్బందితో కలసి వాసవి నగర్ లో ఇంటింటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. గోనుగుంట సందీప్ పాల్గొన్నారు.



నెల్లూరులో అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి నారాయణ

26న మూర్ఛ వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు


నారాయణ వైద్యశాలలో ఈనెల 26వ తేదిన మూర్ఛవ్యాధిగ్రస్తులకు రాయితీలతో కూడిన చికిత్సలు అందజేసేందుకు ప్రత్యేక ఎపిలెప్సీ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి.హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాతో న్యూరాలజీ విభాగాధిపతి డాక్టరు ఎన్ఎస్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ మూర్ఛ వ్యాధిగ్రస్తులలో ఎన్ని మందులు వాడినా ఉపశమనం పొందని వారు శస్త్రచికిత్స (ఎపిలెప్సీ సర్జరీ) ద్వారా సమస్యను అధిగమించవచ్చున్నారు.నారాయణ హాస్పిటల్లో మూర్ఛ వ్యాధికి ప్రత్యేక ఎపిలెప్సీ క్లినిక్ ఎపిలెప్సీ సర్జరీ యూనిట్ను ఏర్పాటు చేసి గత 3 ఏళ్లలో 30కి పైగా శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. అనేక మంది అవగాహన లేక ఎపిలెప్సీ సర్జరీ ప్రమాదమనే అపోహతో, ఖరీదైన ఈ శస్త్రచికిత్సలు చేయించుకునే ఆర్థికస్థోమత లేక సాధారణ జీవితాన్ని గడపలేక మానసికంగా కంగిపోతుంటారన్నారు. ఈ సమస్యలకు పరిష్కారం ఈ ఎపిలెప్సీ స్పెషల్ క్లినిక్ ద్వారా పొందవచ్చున్నారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టరు ఎన్.ఎ సాయికిరణ్ మాట్లాడుతూ మూర్ఛ వ్యాధికి శస్త్రచికిత్స. సదుపాయం దేశంలో కొద్దిచోట్ల మాత్రమే అందుబాటులో ఉందన్నారు.ఈ ఎపిలెప్సీ స్పెషల్ క్లినిక్ సేవల కొరకు నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్ నందు న్యూరాలజి విభాగంలో సంప్రదించవలెనని తెలిపారు. వివరాలకు 9640100555 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆర్. హరీష్, న్యూరాలజిస్ట్ డాక్టరు డి.ఆర్ అనూష, నారాయణ హాస్పిటల్ ఏజీఎం. ఎ.సి. శేఖర్ రెడ్డి ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు

కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం

నెల్లూరు : వ్యాధి వచ్చిన తర్వాత నివారణకు మందులు వాడడం కన్నా వ్యాధి రాకుండా ముందుగానే జాగ్రత్త పడటం ఎంతో మేలని డిఎంహెచ్ఒ ఎం. పెంచలయ్య పేర్కొన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి.యం.పి అసోసియేషన్) ఆధ్వర్యంలో మంగళవారం గాంధీబొమ్మ నుంచి టౌన్ హాల్ వరకు జరిగిన కేన్సర్‌పై అవగాహన ర్యాలీని డి.ఎం.హెచ్ఒ ప్రారంభించి మాట్లాడారు. ప్రమాదకర వ్యాధులలో ఒకటైన క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించుటకు పిహెచ్‌పిలు కషి అభినందనీయమన్నారు. నారాయణ డెంటల్ కాలేజీ హెచ్ఒడి డాక్టర్ నటరాజన్ కన్నన్ మాట్లాడుతూ ప్రమాదకరమైన అలవాట్లు ధూమపానం, మద్యపానాలకు దూరంగా ఉండాల న్నారు. జిల్లా యూత్ కో ఆర్డినేటర్ డా. ఎ. మహేందర్ రెడ్డి మాట్లాడారు. సుస్మిత, దిలీప్, నర్సింగ్ కాలేజీస్, నారాయణ డెంటల్ స్టూడెంట్స్, పీ. హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, పీ. హెచ్.పీ నాయకులు శాఖవరపు గోపాల్, గోరంట్ల శేషయ్య ఉన్నారు.



లక్ష్యాలను అధిగమించాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో మంగళవారం పశుసంవర్ధక శాఖపై జరిగిన డివిజన్ సమీక్షా సమావేశానికి నెల్లూరు జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రమేష్ నాయక్ హాజరునారు. డివిజన్ ఉప సంచాలకులు శ్రీధర్ రావు అధ్యక్షతన శాఖ ప్రగతిని రివ్యూ చేశారు. సమావేశంలో రమేష్ నాయక్ మాట్లాడుతూ గోకులం షెడ్స్ అప్లికేషన్స్ ఎంపిడిఒకు సమర్పించాలని , గాలి కుంటు వ్యాధి, బసెల్లా వ్యాధి టీకాలు నూరు శాతం వేయటం, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు రుణాలు పొండటానికి అప్లికేషన్స్ తీసుకోవాలన్నారు జిల్లా డీడా ఎక్సక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, కందుకూరు డివిజనల్ ఆఫీస్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, కందుకూరు, వి. వి పాలెం, ఉలవపాడు, కలిగిరి, దుత్తలూరు సహాయ సంచాలకులు చంద్ర మోహన్, బ్రహ్మయ్య, సురేష్ రామచంద్రారెడ్డి ఉన్నారు.

కందుకూరు సబ్ రిజిస్ట్రార్‌గా రామకోటయ్య

కందుకూరు : కందుకూరు సబ్ రిజిస్ట్రార్‌గా రామకోటయ్యను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. బాపట్ల జిల్లా మార్టూరు నుంచి ఇక్కడికి వస్తున్నారు. ఈ మేరకు ఉన్నతా ధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. గతంలో రామ కోటయ్య ఇక్కడ సీనియర్ అసిస్టెంట్ గా విధులను నిర్వహించారు. ఇప్పటివరకు ఇక్కడ సబ్ రిజిస్టర్ గా విధులను నిర్వహించిన విజయలక్ష్మి మార్కాపురంకు బదిలీపై వెళ్ళారు. సీనియర్ అసిస్టెంట్ నరసింహ రావు పొదిలికు వెళ్లారు.

సోలార్ పలక ఏర్పాటుకు సబ్సిడీ

నెల్లూరు : ప్రభుత్వ సబ్సిడీతో గహాలకు ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ ఆఫ్ నెలకొల్పుటకు పీఎం సూర్య ఘర్ ముప్తి బిజిలీ యోజన కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ నందు పీఎం సూర్యఘర్ ముప్తి బిజిలి యోజన పథకం అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ ముప్తి బిజిలి యోజన పథకం గహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక, కరపత్రాలను కలెక్టర్, ఆనంద్, జడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ఆవిష్కరించారు. జెడ్‌పి సిఇఒ కన్నమ నాయుడు, విద్యుత్ ఎస్ఇ వి.విజయన్ ఉన్నారు.

వరద బాధితులకు చేయూత

నెల్లూరు : ఈ మధ్య సంభవించిన వరదలో విజయవాడ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురైన విషయం మనందరికీ తెలిసిందే. సర్వం కోల్పోయిన కుటుంబాలకు మేము సైతం అంటూ నెల్లూరు వాకర్స్ అసోసియేషన్ తమ వంతు సహాయాన్ని 2022 వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కొంత మొత్తాన్ని నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు జాయింట్ కలెక్టర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 11,24,028లు మంగళవారం అందజేయడం జరిగింది.


పొలం పిలుస్తోంది..

తోటపల్లిగూడూరు : వరి సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించే ఉద్దేశంతో ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ. రాజ్ కుమార్ పేర్కొన్నారు. మం గళ వారం మండలంలోని నరుకూరు, పేడూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి.

కందుకూరు : మండలంలోని పలుకూరు, మహాదేవపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వివేక్ ఆర్ కామత్, డ్వామా ఏపి డి. జె.బాబూరావు, ఉద్యానవన శాఖ అధికారి పి.బ్రహ్మసాయి ఉన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం : స్థానిక పోలీస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ కలిగిరి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన నూకసాని రఘును ఎస్ఐ మహమ్మద్ సుభాని సత్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ కానిస్టే బుల్ సేవలను కొనియాడారు. అనంతరం రఘును సత్కరించి జ్ఞాపికను అందజేశారు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



కానిస్టేబుల్‌ను సత్కరిస్తున్న ఎస్ఐ

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని అన్నేబోయినపల్లి మన్నేరు నుంచి బుధవారం తెల్లవారు జామున ఇసుకను తరలిస్తుండగా ఎస్ఐ షేక్ మహబూబ్ సుభాని తన సిబ్బంది సహాయంతో అన్నేబోయినపల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసు నమోదు చేశారు.

గుడ్లూరు: నరసాపురం నుంచి కావలికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక లోడు ట్రాక్టర్లని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటరావు మంగళవారం తెలిపారు.

ఎన్‌సిసి క్యాడెట్లు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు సి.ఓ మోహన్, ఎస్ ఎం పుష్ప రాజు , పి.ఎస్ స్టాఫ్ నారాయణ ఇంద్రజిత్ పర్యవేక్షణలో మంగళవారం ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక జరిగింది. సుమారు 120 మంది బాల,బాలికలు పాల్గొనగా వారిలో శారీరిక దారుఢ్యము, పరుగు పోటీలు, హైటు, వెయిట్ మొదలగు పరీక్షలను నిర్వహించి బాలికలలో 19 మంది, బాలురలో 24 మందిని ఎంపిక చేశారు. కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

3 నుంచి శరన్నవరాత్రులు

నెల్లూరు : జిల్లా చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోనిశ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈవో జనార్దన్ రెడ్డి, ఎస్ ఈ సంపత్ కుమార్, ఆర్డిఓ మలోల, ఉత్సవ కమిటీ చైర్మన్ అలహరి విజయ్ కుమార్, సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి ఉన్నారు.

నేడు అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి : స్వర్ణాంధ్ర- 2047 విజన్ డాక్యుమెంట్‌తో గ్రామాల అభివృద్ధిపై బుధవారం గ్రామాల అభివృద్ధి కోసం అభిప్రాయాల సేకరణ చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి షేక్.కరిముల్లా పేర్కొన్నారు. ముఖ్యంగా మండల ప్రజలు తమతమ పంచాయతీల వారీగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు అన్ని రకాల ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎంపిడిఒ బదిలీ

ప్రజాశక్తి-మర్రిపాడు : ఎంపిడిఒ పి.నాగమణి మత్తుకూరుకు బదిలీ అయ్యారు. ఏడాది క్రితం మర్రిపాడు ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టి సాధారణ ఎన్నికల్లో ప్రకాశం జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఎన్నికల అనంతరం మళ్లీ ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టి సాధారణ బదిలీల్లో మత్తుకూరుకు బదిలీ అయ్యారు. ఆమె అధికారులతో, సిబ్బందితో ఫిర్యాదుదారులతో మంచిపేరు తెచ్చుకున్నారు.

వాటర్ కూలర్ వితరణ

ప్రజాశక్తి-కావలి : విశాఖపట్నంకు చెందిన వ్యాపారవేత్త ఇరువూరి మాల్యాద్రి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మంగళవారం పెద్దపవని పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్‌ను వితరణగా అందించారు. ఈ సందర్భంగా హాజరైన ఎంఇఒలు గోవిందయ్య, వెంకటసుబ్బయ్య మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మహేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన రావు, సహోపాధ్యాయులు ఏడుకొండలు, గ్రామపెద్దలు సుబ్బారావు, బుల్లయ్య, వెంకటసుబ్బయ్య, చాగంటి వెంకటేశ్వర్లు, సునీల్ మొదలైన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత ఇరువూరి మాల్యాద్రిని మండల విద్యాశాఖ అధికారులు శాలువాతో సత్కరించారు.

గోడౌన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని బాణసంచా గోడౌన్‌లో ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఎ.శివయ్య మంగళవారం తనిఖీ చేశారు. దసరా పండుగ దృష్ట్యా ఎస్‌పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డిఎస్‌పి శ్రీధర్ సూచనల మేరకు తనిఖీలు నిర్వహించారు. అనంతరం రికార్డులను లైసెన్సులను పరిశీలించారు. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు చేయాలని సూచించారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : దీపావళి పర్వదినం సమీపిస్తున్న నేపథ్యంలో బాణసంచా పేలుళ్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డిఎస్‌పి శ్రీధర్ సూచనలతో ఎస్ఐ రఘునాథ్ మండలంలోని బాణసంచా కేంద్రాలను పోలీస్ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను ఆత్మకూరు పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని అప్పారావుపాళెం వద్ద రెండు ట్రాక్టర్లు, గండ్లవీడు వద్ద రెండు ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణ జరుగుతున్నట్లు సమాచారం రావడంతో సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానీల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. ఆత్మకూరు సర్కిల్ పరిధిలో ఇటీవల కాలంలోనే 30 ట్రాక్టర్లు, ఆరు లారీలను పట్టుకున్నట్లు సిఐ వివరించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘం ఉన్నత పాఠశాల పాతఊరులో గణిత ఉపాధ్యాయులుగా, ఎన్‌సిసి ఆఫీసర్‌గా పనిచేస్తున్న షేక్.మస్తాన్ వలీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు షేక్.మస్తాన్ వలీని సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ వెంకట రమణమ్మ, కమిటీ సభ్యులు శ్యాంబాబు, ఉపాధ్యాయులు మధుసూదన్, దయాలత, కృష్ణవేణి, రోశయ్య, శిరీష, సుజాత, సరళకుమారి, ప్రసూన, సునందిని, రాజేశ్వరి, మనోహర్, రమేష్, లక్ష్మీ ప్రసూన, సుజాత, ఎన్‌సిసి సహాయకులు తోకల వెంకటేశ్వర్లు, ఓల్డ్ స్టూడెంట్ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

అజీజ్ నియామకంపై హర్షం

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ నియమితులైనందుకు మంగళవారం బోగోలు ముస్లిం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారని, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్‌కె జహీర్ పేర్కొన్నారు. టిడిపి కోసం నిజాయితీగా పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, అందుకు నిదర్శనం అబ్దుల్ అజీజ్ అని తెలిపారు.

డిఎస్‌పి శ్రీధర్‌కు సన్మానం

ప్రజాశక్తి-కావలి : సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా, కావలికి బదిలీ అయి కావలిలో ఉద్యోగ బాధ్యతలు, స్వీకరించిన శుభసంధర్భంగా డిఎస్‌పి పి.శ్రీధర్‌ను కావలిలో వివిధ స్వచ్ఛంద సంస్థల, నిర్వాహకుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలుసుకొని దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులను పరిచయం చేశారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్.బాషా, కావలి డివిజన్, పిఎంపి అసోసియేషన్, పి వి రమణయ్య, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్,రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎంవి ప్రసాద్ రావు, సంయుక్త సేవాసంస్థ జి.సురేంద్ర, విశ్రాంత ఉప తహాశీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, ఆపద్భాంధవ సేవాట్రస్ట్ దామా మధుసూదన్ రావు, జాగో సేవా సంస్థ షేక్ జమీర్, టైం టు హెల్ప్ ఎన్.రమేష్, ఘంటశాల, రామచంద్రయ్య, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డే

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటరీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి పాల్గొని ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్‌వి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను తొలగించడం అన్యాయం

ప్రజాశక్తి-కావలి

పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులను 60 సంవత్సరాల పేరుతో పనులకు ఆపేయడం చాలా అన్యాయమని, తిరిగి పనిలో కొనసాగించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ కార్మికులను 60 సంవత్సరాల పేరుతో నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వం ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉత్త చేతులతో ఇళ్లకు పంపడం చాలా దారుణమని, గతంలో కార్మికులు ఓపిక ఉన్నన్ని రోజులు పారిశుధ్య పనులు చేసుకునే వారని గత ప్రభుత్వం 60 సంవత్సరాల వయస్సు పరిమితి నియమించి కార్మికులకు అన్యాయం చేసిందని ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పిందని, ఇప్పుడు గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తుందని ఇది చాలా దారుణమని తొలగించిన కార్మికులకు ప్రభుత్వం రూ.5 లక్షల బెనిఫిట్స్, నెలకు రూ.5వేల పెన్షన్, విధానం కొనసాగించాలని లేనిచో కార్మికుల కుటుంబాలలో ఒకరిని పనిలో నియమించాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో ఆందోళన చేయాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, యూనియన్ నాయకులు ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, ఎం.పోలయ్య, కార్మికులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నూతనంగా ఆటో యూనియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు కటారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులు కష్టనష్టాలపై చర్చించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పోలీసులు విధిస్తున్న అక్రమ జరిమానాలను ఆపాలన్నారు. ఆటో డ్రైవర్ల ఆర్థిక దోపిడీని అరికట్టాలన్నారు. కార్మికుల కోసం ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా తీర్మానం చేసి, అనంతరం నూతన కమిటీని అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్‌కె ఫజుల్, ఎస్‌కె అప్సర్, కోశాధికారిగా గడ్డం వినోద్‌ను ఆటో కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరావు, సిపిఎం మండల కార్యదర్శి వర్ధన్, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



ఎన్నికైన కమిటీ సభ్యులు

గురజాడ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఆరోగ్య కేంద్రంలో గురుజాడ అప్పారావు 162 జయంతి వేడుకలు ఐద్వా మహిళా సంఘం నాయకురాలు గౌరవరం శ్యామలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ మహిళాభ్యున్నతి కోసం అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాల ఖాసింబీ, హస్పిటల్ సిబ్బంది కొండారెడ్డి, జగన్మోహన్, తిరుపతమ్మ, వైద్య సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు, హిమబింధు, అపర్ణ, ప్రసన్న, శ్రీలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



కలకత్తా ఘటనపై ఐద్వా ఖండన

ప్రజాశక్తి-మర్రిపాడు : కలకత్తాలో మహిళా డాక్టర్‌ను హత్య చేసిన మృగాలను శిక్షించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు గౌరవారం శామలమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునేలా మానవ మృగాలు ఆరాచకాలు సృష్టిస్తున్నాయన్నారు. ట్రైనింగ్ డాక్టర్‌ను మానభంగం చేసి చిత్రహింసలు పెట్టి హత్య చేసి చంపడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు శ్యామలమ్మ, మహిళా గ్రామ కార్యదర్శి ఖాసింబీ, సూపర్‌వైజర్లు కొండారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



నేడు సీతారాం ఏచూరి సంతాపసభ

ప్రజాశక్తి-కావలి : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను బుధవారం పట్టణంలోని శివరామసుబ్బయ్య భవనంలో సాయంత్రం 4గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నేతలు ప్రధాన వక్తలుగా ఎం.మోహన్ రావు, డాక్టర్ బి రవి కుమార్, కెవి శేషారెడ్డి (అడ్వకేట్), జి శ్రీనివాసమూర్తి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఓల్డ్ అండ్ న్యూ స్టూడెంట్స్, మిత్రులు, అభిమానులు, ఆత్మీయులు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.

పలుచోట్ల 'ఇది మంచి ప్రభుత్వం'



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి : నాయకుల్లా కాదు.. ప్రజలకు సేవకుల్లా.. పని చేస్తున్నామని, అందుకే 'ఇది మంచి ప్రభుత్వం' అని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం 13వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డుకు విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరి శ్రీనివాసులు, మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, బీజేపీ నాయకులు సివిసి సత్యం, కుట్టుబోయిన బ్రహ్మానందం, మంద కిరణ్, సుందరశెట్టి సుజి, జనసేన కావలి ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్, పొబ్బా సాయి విఠల్, సిద్ధు, సమ్మను వెంకట సుబ్బయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : ఇది మంచి ప్రభుత్వం అని టిడిపి సీనియర్ నాయకుడు సత్యంరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి గడపకి వంద రోజులు ప్రభుత్వం అందించిన పథకాలు ప్రజలకు తెలియజేస్తూ ఇంటికి స్టికర్ అంటించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-జలదంకి : వైసిపి పాలనలో పంచాయతీ వ్యవస్థతోపాటు ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అన్నారు. మళ్లీ చంద్రబాబు నాయుడు పాలనలో పంచాయతీ వ్యవస్థతోపాటు అన్ని వ్యవస్థలు పూర్వ వైభవం సంతరించుకున్నాయన్నారు. మంగళవారం మండలంలోని రామవరప్పాడు గ్రామంలో సర్పంచ్ ఉన్నం సరస్వతి అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు పి.మధుమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు వంటేరు జయచంద్ర రెడ్డి, ఉన్నం రవి నాయుడు, ఎంపిడిఒ చంద్రశేఖరి, తహశీల్దార్ హేమంత్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు రామిరెడ్డి, శైలజ, శ్రీనాథ్ రెడ్డి, జనసేన నాయకులు రామ చైతన్య, నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏగూరి రఘు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలో టిడిపి లోని ఏ ఒక్క నాయకులు గానీ, కార్యకర్తలు గానీ అవినీతికి పాల్పడకుండా ఉండాలని ప్రభుత్వ సహకారంతో వారిని తగిన విధంగా ఆదుకుంటామని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 14, 17వ వార్డులలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టౌన్ అధ్యక్షులు ఎం వి శేషయ్య, రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, వేటూరి శివరామ కృష్ణారెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మోర్ల మురళి, చీర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. అనంతరం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు బీద గిరిదర్ మాట్లాడారు. కార్యక్రమంలో పలగట్ల శ్రీనివాసులు, ఉటు శ్రీకాంత్, బిట్రగుంట చైతన్య, బండి శ్రీనివాసులు రెడ్డి, తోట శ్రీహరి, రామిశెట్టి కృష్ణ చైతన్య, కావలి జగన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని లింగంగుంట గ్రామంలో మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాత దేవరాయపల్లి సర్పంచ్ రామీజా బేగం, సుబ్బారెడ్డి, కచిరి దేవారాయపల్లి నుంచి ప్రభాకరరావు, పాతాలపల్లి నుంచి వెంకటరమణా రెడ్డి, ముస్తాపురం నుంచి శ్రీమన్నారాయణ, వెంగంపల్లి నుంచి శ్రీహరి, మహేష్ ముత్తుకూరు నుంచి కలువాయి రమణయ్య సురేంద్ర, వరికుంటపాడు నుంచి వెంకటేశ్వర్లు రెడ్డి, అనంతసాగరం నుంచి మనోజ్, సుబ్బారెడ్డి, ఖాసిం భాషా, ఆమని చిరువెళ్లా నుంచి రమణా రెడ్డి, సోమశిల నుంచి ఉప్పలపాటి సీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మిక్స్‌డ్ కాలనీ, బీసీ కాలనీలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని కూటమి నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, తోడేటి నరేష్, జనసేన నాయకులు చిన్నా, సచివాలయం సిబ్బంది అనిల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం ప్రజలకు జరిగిన మేలు గురించి 23వ వార్డులో ఆలా శ్రీను ఆధ్వర్యంలో నాయకులు ఇది మంచి ప్రభుత్వం నిర్వహించారు. కూటమి నాయకులు అప్పల కళ్యాణ్ చక్రవర్తి, వనమ శెట్టి చంద్రశేఖర్, కొట్టు సాయి, జి.రవికుమార్, ఎం.పవన్, ఎ.అశోక్, ఆటో సాయి, సచివాలయ ఉద్యోగస్తులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ఇంటికి స్టిక్కర్లు అంటించారు.

లే అవుట్‌లలో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని స్పార్క్ సిటీ లేఅవుట్‌లో మంగళవారం ఎపి లోకాయుక్త డిప్యూటీ డైరెక్టర్ ఇన్వెస్టిగేషన్ అధికారి వి.గంగరాజు పరిశీలించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని స్పార్క్ సిటీ లేఅవుట్‌లో ఇరిగేషన్ అలుగు కాలువలు ఆక్రమించి లేఅవుట్లు వేసి అమ్మేశారని ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు ఈ పరిశీలనలో తహశీల్దార్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఆర్ఐ ప్రదీప్‌లతో కలిసి ఆయన లేఅవుట్లలో తిరిగి రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించారు. 2012లో మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడిన సమయంలో ఈ లేఅవుట్ ఏర్పాటు చేశారు. సుమారు 240 పైగా ప్లాట్లు ఏర్పాటు చేశారు. ఈ లేఅవుట్‌లో 19.70 ఎకరాలలో ఏర్పాటు అయింది. కాగా అందులో 5.60 ఎకరాల మాత్రమే కన్వర్షన్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఇలా కన్వర్షన్ పూర్తిస్థాయిలో చేయని ఈ లేఅవుట్ హిందూ శ్మశాన వాటిక 50సెంట్లు, 32సెంట్లు ప్రభుత్వ భూమి, ఇలా ఆక్రమించిన భూమి 2.17 ఎకరాలున్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 87ప్లాట్లు ఇరిగేషన్ స్థలం శ్మశాన స్థలంలో ఏర్పాటు చేసినట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. పూర్తిస్థాయిలో అనుమతులు లేవని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఇలా అనధికారికంగా వేసిన లేఅవుట్‌కు అనుమతులు ఎలా ఇచ్చారో.. ఆక్రమించిన భూమి గురించి అధికారులు పట్టించుకోని వైనం తదితర అంశాలపై లోకాయుక్త ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తున్నట్లు గంగరాజు తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



స్పార్క్ సిటీ లే అవుట్‌లో పరిశీలిస్తున్న లోకాయుక్త అధికారులు

'ఏచూరి' మృతి తీరని లోటు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అల్లూరు : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశ రాజకీయాలకు తీరని లోటు అని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. అల్లూరు సిపిఎం కార్యాలయంలో టౌన్ కార్యదర్శి షేక్.రషీద్ అధ్యక్షతన సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతరం జిల్లా కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుళ్ళూరు గోపాల్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన జీవితం ప్రజా పోరాటాలకే అంకితమైందన్నారు. 1974లో ఎస్ఎఫ్ఐలో చేరి అంచలంచెలుగా ఎదిగారని, కేంద్ర కమిటీ సభ్యునిగా, పోలిట్‌బ్యూరో సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి గోపసాని రమేష్, జిల్లా ఆశావర్కర్స్ కార్యదర్శి విజయమ్మ, నేతగాని రమణయ్య, పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని సిరిపురం గ్రామస్తులు ముక్కు వారి కుటుంబసభ్యులు రూ.10వేలు విలువైన బియ్యం, నిత్యావసరాలను బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాథలకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా దాత ముక్కు తిరుమలరావు మాట్లాడుతూ తమ కుటుంబం తరపున గత సంవత్సరం కూడా ఆదరణ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్‌లు కూడా ఇచ్చామన్నారు. కేంద్రంలోని అనాథలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, కేంద్రం నిర్వాహకులు కట్టిపల్లి సింహాద్రి, భవాని సేవలు ప్రశంసనీయమని దాతలు కొనియాడారు. ముక్కు సుబ్రహ్మణ్యం, రమణమ్మ, తిరుమలరావు, కనకమ్మ, సూర్యతేజ, మాకాని సుబ్బమ్మ, కిరణ్ కుమార్, జామ సుధారాణి, దాసరి అమరావతి, తదితరులు పాల్గొన్నారు.





పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-కోవూరు : వ్యవసాయ రంగంలో ఆధునిక సాగు పద్ధతులపై అన్నదాతలకు అవగాహన కోసమే ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టిందని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కొడవలూరు మండలం, రామన్న పాళెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పి సత్యవతి, అడిషనల్ డైరక్టర్ డి సుజాత, కొడవలూరు మండల తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, శాస్త్రవేత్తలు ఓబయ్య, పరమేశ్వరం, టిడిపి మండల ఇన్‌ఛార్జ్ ముంగమూరు శ్రీహరి రెడ్డి, అమరేందర్ రెడ్డి, ధనమ్మ, డేగా దయాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, మందపాటి ప్రవీణ్ రెడ్డి, దువ్వూరు విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని గండిపాలెం గుడినరవ గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గండిపాలెం గుడినరవ గ్రామాలలో సాగులో ఉన్న వరి పొలాలను పరిశీలించారు. ఎఎంసి యార్డ్ శాఖ అధికారి మస్తాన్, ఎఇఒ రాజశేఖర్, విఎఎలు, ఫిషరీ డిపార్ట్‌మెంట్ జెడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరు, పెద్దిరెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పోక మహేష్, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, యూనిట్ ఇంచార్జ్ నాదెండ్ల రాజా, సర్పంచ్ అరవ మహేష్, విరువూరు మాజీ సర్పంచ్ మాలెం వెంకట సుబ్బారెడ్డి, ప్రతినిధులు, రైతులున్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని లింగంగుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం లింగంగుంట గ్రామ సర్పంచ్ మెట్టుకూరు అమ్మనమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్, ఆత్మకూరు ఎఎంసి సూపర్ వైజర్ మునీంద్ర, గ్రామ ఉపసర్పంచ్ మెట్టుకూరు సుబ్బారెడ్డి, ఎంపిటిసి రాపూరు బుజ్జమ్మ, మెట్టుకూరు కృష్ణా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని బోయిల చిరివెళ్ల రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన అటువంటి వెటర్నరీ డాక్టర్ కృష్ణ కృత్రిమ గర్భధారణ, గోకులం షెడ్లు వివరాలు గురించి వివరించారు. కరటంపాడు ఎపిసిపిఎఫ్ సిబ్బంది ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. కార్యక్రమంలో విఎఎలు షేక్.యస్థాని, శ్రావణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని తూర్పు గుడ్లదోన, అనంతపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి సురేష్ నిర్వహించారు. వ్యవసాయ సిబ్బంది శిరీషా, అన్సార్, సర్పంచ్ పెంచలరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రసాయన ఎరువుల వినియోగాలు తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని మండల వ్యవసాయ అధికారి ఎం.సురేంద్రరెడ్డి అన్నారు. మండలంలోని చల్లాయపాలెం, కాలయకాగోళ్ళు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎంసి సూపర్‌వైజర్ రవిచంద్ర, విఇఎ పి.కళ్యాణి, మత్స్యశాఖ అధికారులు ఎ.పొట్టెయ్య, రంజిత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని మర్రిపాడు, ఇర్లపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ నిర్వహించారు. మర్రిపాడులో సాగులో ఉన్న సజ్జ, మిరప పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఎడిడి గురు జయంతి, పట్టు పరిశ్రమ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ బి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి, వెటర్నరీ అసిస్టెంట్లు, టిడిపి మండల కన్వీనర్ జనార్ధన్ నాయుడు, నారాయణ, మర్రిపాడు సర్పంచ్ షేక్ బీబీజాన్, వైస్ ప్రెసిడెంట్ జి.చెన్నప నాయుడు, మండల జనసేన కోఆర్డినేటర్ రమణ, ఇర్లపాడు సర్పంచి శ్రీనివాసులు, టిడిపి నాయకులు గుర్రం నాగేశ్వరరావు, మోటుపోతుల బ్రహ్మానాయుడు, రైతులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధిత చిన్నారికి చేయూత

ప్రజాశక్తి-మర్రిపాడు : మర్రిపాడు గ్రామానికి చెందిన పఠాన్ మస్తాన్, బేగం దంపతుల కుమార్తె హబీబా ఏడాది నుండి కేన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉంది. నిరుపేద కుటుంబం కావడంతో టీ దుకాణం నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మెరుగైన వైద్యం కోసం రూ.10లక్షలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు. ఆర్థిక స్థోమతలేక చిన్నారి మంచానికే పరిమితమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల సచివాలయం ఇంజనీర్ల అసోసియేషన్ తరపున అధ్యక్షులు హరీష్, సభ్యులు సుబ్బయ్య, శివయ్య, ప్రణయ్, ఆయేషా, నిలోఫర్ రూ.4వేలను చిన్నారి తండ్రికి అందజేశారు. కుటుంబం సహాయం చేసే దాతలు కోసం ఎదురు చూస్తున్నారు.

సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ డిఆర్ విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీలు డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు సాంస్కృతిక పోటీల ప్రాంగణం జవహర్ భారతి ఎంఎం హాలులో మంగళవారం వక్తృత్వ పోటీలు, ఏకపాత్రాభినయనాలు, గ్రూపు డ్యాన్సులు నిర్వహించారు. కార్యక్రమాలు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్ జ్యోతిశ్రీ పర్యవేక్షణలో జరిగాయి. న్యాయ నిర్ణేతలుగా టి.పోతురాజు, డాక్టర్ జె.కృష్ణప్రసాద్, డాక్టర్ వెంకట్రావు, పి.నారాయణ, ఎల్.ఎన్.శిరీష, నల్లూరు రామకృష్ణ, లక్ష్మీ ప్రశాంతి వ్యవహరించారు. లెక్చరర్లు ఎం.శిరీష, అమరావతి తమ సేవలందించారు.